RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి105 పేజీలు 04 సోమవారం29 సెప్టెంబర్2025

## 72,300 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు




మన సాక్షి గొంతుక డెస్క్ పీఎం ఇ-డ్రైవ్ పథకం కింద దేశంలో 72,300 విద్యుత్తు వాహన (ఈవీ) ఛార్జింగ్ స్టేషన్లను రూ.2,000 కోట్లతో నెలకొల్పేందుకు కేంద్రప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ప్రభుత్వ కార్యాలయాలు, నివాస సముదాయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు నెలకొల్పేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలకు, ఛార్జింగ్ పరికరాలకు 100% సబ్సిడీ ఇస్తామని తెలిపింది. అయితే ఈ ఛార్జింగ్‌స్టేషన్లన్నీ ఎవరైనా స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు అందుబాటులో ఉండాలి.

## 66 వేలు దాటిన మృతుల సంఖ్య



మన సాక్షి గొంతుక డెస్క్ యావత్తు ప్రపంచం నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు ఎదురవుతున్నప్పటికీ.. గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆపడం లేదు. దాదాపు రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ దాడుల్లో మరణించిన వారి సంఖ్య 66 వేలు దాటింది.విషయాన్ని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. ఆదివారం నాటికి మృతుల సంఖ్య 66,005కు చేరుకుంది తెలిపింది





## ఎవరినీ నష్టపోనివ్వం..

## ఇది ప్రజా ప్రభుత్వం

మన సాక్షి గొంతుక డెస్క్ మూసీ నది పునరుజ్జీవం కోసం నగరవాసులు సహకరించాలని, మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం కోల్పోతున్న వారందరికీ శాశ్వత నివాసం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. " ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం. పేదలకు అండగా నిలబడుతుంది" అని హామీ ఇచ్చారు. నగరంలోని అంబర్‌పేటలో హైడ్రా పునరుద్ధరించిన 'బతుకమ్మ కుంట'ను ఆదివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డి నగర ప్రజలకు అంకితం చేశారు. బతుకమ్మకుంటను ప్రారంభించడంతోపాటు పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు.




## ఆపరేషన్ సిందూర్ - ఆపరేషన్ తిలక్

మన సాక్షి గొంతుక డెస్క్ ఆపరేషన్ సిందూర్ తర్వాత ఆపరేషన్ తిలక్ అనే అర్థం వచ్చేలా ట్వీట్‌లో పేర్కొన్నారు.'క్రీడా మైదానంలోనూ ఆపరేషన్ సిందూర్.. ఫలితం మాత్రం మారలేదు. భారత్‌దే గెలుపు. మన క్రికెటర్లకు అభినందనలు'అని మోదీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.ఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ(53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 69 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో టీమిండియాకు చిరస్మరణీయమైన విజయాన్నందించాడు



## మాయలో పడి ప్రభుత్వ స్థలాలను కొనొద్దు

మన సాక్షి గొంతుక డెస్క్ తుమ్మిడికుంట చెరువు కబ్జా చేసి ఎన్ కన్వెన్షన్ ఏర్పాటు చేశారని... అయితే తాము అడిగి చూస్తే, వారికున్న పాత సావాసాలతో కొంత ఆలోచన చేశారని సీఎం రేవంత్ అన్నారు. దీంతో అధికారులు వెళ్లి ఎన్ కన్వెన్షన్‌ను తొలగించారని చెప్పారు. దీంతో తర్వాత నాగార్జుననే ముందుకు వచ్చి... ఇలాంటి వివాదాలు వద్దని చెప్పి, ప్రజలకు ఆదర్శంగా ఉండేందుకు చెరువు పునరుద్దరణకు రెండు ఎకరాల భూమి అప్పగిస్తున్నానని తెలిపారని చెప్పారు. అలా ఎవరూ చేసినా తాము అభినందనలు తెలపుతామని అన్నారు. మహానగరంలో ఎంతోమంది మాయగాళ్లు ఉన్నారని... వారి మాయలో పడి ప్రభుత్వ స్థలాలను కొనుగోలు చేయవద్దని పేదలను కోరుతున్నానని తెలిపారు.



## విజయ్ కన్నీటి ట్వీట్

మన సాక్షి గొంతుక డెస్క్ నా గుండె ముక్కలైపోయింది. నా హృదయం విషాదంతో నిండిపోయింది. కరూర్ లో ప్రాణాలు కోల్పోయిన సోదరులు, సోదరీమణుల కుటుంబాలకు నా గంభీర శాంతి సూచనలు. గాయపడ్డవారి త్వరిత స్వస్థత కోసం ప్రార్థిస్తున్నాను." అని ఏమోషనల్ అయ్యారు.నటుడి ఈ భావోద్వేగ ప్రకటనపై మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఆయన దుఃఖాన్ని అర్థం చేసుకుంటుండగా, మరికొందరు ఆయన కరూర్ హాస్పిటల్‌ను సందర్శించకుండానే చెన్నైకు వెళ్లడాన్ని విమర్శించారు.

మన సాక్షి
గొంతుక
సోమవారం29 సెప్టెంబర్2025

# నర్కూడ నూతన విశ్వకర్మ సంఘం ఎన్నికలు ఉత్సాహంగా

## అధ్యక్షుడిగా పెద్దోజి మాధవచారి, నూతన కమిటీ బాధ్యతలు స్వీకారం



శంషాబాద్, సెప్టెంబర్ 28(మన సాక్షి గొంతుక)నర్కూడ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగిన విశ్వకర్మ సంఘం సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడిగా ఆంధ్రప్రభ రిపోర్టర్ పెద్దోజి మాధవచారి బాధ్యతలు చేపట్టగా, ఉపాధ్యక్షుడిగా కమ్మరి ప్రకాష్ చారి, జనరల్ సెక్రటరీగా



పెద్దోజు సుదర్శన చారి, జాయింట్ సెక్రటరీగా పెద్దోజు అరవింద్, కోశాధికారులుగా కమ్మరి పాండు చారి, ఏ. గౌతమ్ చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కమ్మరి నరసింహ చారి, పి. శ్రీశైలం చారి, కే. ప్రభు చారిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు పెద్దోజి మాధవచారి మాట్లాడుతూ, “సభ్యుల విశ్వాసానికి తగిన విధంగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తాను. సమాజంలో విశ్వకర్మ వర్గం మరింత బలపడేలా కృషి చేయడం నా ప్రధాన ధ్యేయం” అని స్పష్టం చేశారు. ఉపాధ్యక్షుడు కమ్మరి ప్రకాష్ చారి మాట్లాడుతూ, “అందరి ఐక్యతే మన బలం. కొత్త కమిటీ అందరి సహకారంతో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపడుతుంది” అన్నారు. జనరల్ సెక్రటరీ పెద్దోజు సుదర్శన చారి మాట్లాడుతూ, “సంఘంలో యువతను ముందుకు తీసుకువచ్చి, వారి ప్రతిభను వినియోగించుకోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టబోతున్నాం” అని పేర్కొన్నారు. కోశాధికారులు కమ్మరి పాండు చారి, ఏ. గౌతమ్ చారిలు మాట్లాడుతూ, “ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటించి, సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం” అని హామీ ఇచ్చారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కమ్మరి నరసింహ చారి, పి. శ్రీశైలం చారి, కే. ప్రభు చారిలు మాట్లాడుతూ, “కమిటీతో కలసి సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను చేపడతాం” అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు కొత్త కమిటీకి హార్దిక అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# దుర్గామాత వద్ద ఘనంగా చండీ హోమం కార్యక్రమం



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా 23 డివిజన్ గౌతమి నగర్ కూడలి వద్ద శ్రీ దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా మండపం వద్ద శనివారం రోజున చండీ హోమం పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యగారు చండీ హోమం గురించి గొప్ప వివరించి,ఈ చండీ హోమం నిర్వహించడం వలన ఈ ప్రాంత కాలనీ ప్రజలకు ఆయురారోగ్య లు,అష్ట ఐశ్వర్య సిద్దిస్తాయని అలాగే ఈ హోమం చేయడం వల్ల కాలనీ ప్రజలకు కష్టసుఖాలు తొలగి అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని అయ్యగారు పేర్కొన్నారు. ఈ హోమంలో కూర్చున్న వారందరికీ అమ్మవారి అనుగ్రహం పొంది ఉండాలని హోమంలో పాల్గొన్న భక్తులు కోట రజిత రాజిరెడ్డి దంపతులు గోపుగాని శ్యామల. చంద్రమోహన్ గౌడ్, నల్లాల రామచంద్రం స్వరూప, నల్లాల ప్రణీత్,రామచంద్రారెడ్డి దంపతులు రాములు కవిత దంపతులు. చిలుముల జ్యోతి, నాగరాజు దంపతులు నీలి రాజు, ఉపేందర్,అజయ్,విష్ణు, హర్ష కాలనీ వాసులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ చండీ హోమంని నిర్వహించిన పూజారి అజయ్ భవాని భక్తులందరికీ అమ్మవారి అనుగ్రహం కలగాలని మనస్ఫూర్తిగా వేడుకున్నాడు.



# బతుకమ్మ సంబరాలలో ఎమ్మెల్యే

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా, మహిళల ఆరాధనకు, ఆనందానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగలో ప్రతి ఒక్కరూ ఏకతా భావంతో, ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలకు గుర్తుగా నిలిచే బతుకమ్మ వేడుకలను ప్రతి ఇంటికి చేరువ చేయడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. అలాగే మహిళల భాగస్వామ్యం సమాజ అభివృద్ధికి అత్యంత ముఖ్యమని, ఈ తరహా సాంప్రదాయ పండుగలు మహిళల ఏకతా, ఆత్మవిశ్వాసానికి వేదికవుతాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ఘనంగా పాల్గొన్నారు...

# అగ్రవర్ణాలకు ఇచ్చిన 10% రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలి

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ కార్యదర్శి పోరుగంటి భార్గవ్ రామ్...



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 28 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరి సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జీవో 9 విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం బీసీల పక్షపాతిగా అభివర్ణిస్తున్నాం బీసీ సంఘాల పోరాటం ఫలితమే ఈ రిజర్వేషన్ల ను సాధించుకోవడం జరిగినది. ఈ రిజినరేషన్ లను ఎవరు వ్యతిరేకించిన తీవ్రమైన పరిణామాలు ఉంటాయని, హెచ్చరిస్తున్నాం వారి భరతం పడతామని రాజకీయ కోణంలో వీటిని చూడవద్దని అగ్రవర్ణాలు వ్యతిరేకించవద్దని మా జనాభా 60 శాతానికి పైగా ఉన్నది జనాభా ప్రాతిపదికపై మేమెంతో మాకంత అనే నినాదం మీద మా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, ముదిరాజ్ నాయకత్వంలో బీసీలు సంఘటితమై చేసిన పోరాటాల ఫలితంగా కుల గణన జరిగింది. దానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడం జరిగినది దీనిని భరించలేని కొందరు అగ్రవర్ణాల వారు కోర్టుకు వెళ్లడం ఎన్నికలను ఆపాలనే దురుద్దేశంతో కొన్ని రాజకీయ పార్టీలు హైకోర్టులలో పిటీషన్లు వేసి బీసీల యొక్క హక్కులను కాలరసే ప్రయత్నం చేస్తున్నారు మా హక్కులను అడ్డుకునే వారిని సహించమని మా హక్కులను రక్షించుకొనడానికి ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమని ఈ సందర్భంగా హెచ్చరిక చేస్తున్నాము. ఈ కార్యక్రమం పాల్గొన్నావారు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరాం, గొల్లపెల్లి మండల అధ్యక్షులు బంగుడపు తిరుపతి, జిల్లా కార్యదర్శి కాళ్ళ రాజయ్య, ఎలివేణి,గంగయ్య, నాగపురి,మహేష్,ఓరగంటి సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి ఆయా కుమారుడికి ఒకేసారి గ్రూప్ - 1, గ్రూప్ - 2 లలో ప్రభుత్వ ఉద్యోగాలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎర్వగూడ గ్రామానికి చెందిన యువకుడు ఎం రాకేష్ ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్– 1 ఫలితాలలో హైదరాబాద్ జిల్లాకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆఫీసర్ గా, గ్రూప్ – 2 ఫలితాలలో రంగారెడ్డి జిల్లాలో (ఎమ్మార్వో) నయాబ్ తహసిల్దార్ గా ఎంపికయ్యారు. తండ్రి నరసింహులు రైతు, తల్లి లక్ష్మి అంగన్వాడి ఆయాగా పనిచేస్తుంది. రాకేష్ తనపై తాను నమ్మకం కోల్పోలేదు. చదువే ఆయుధంగా మార్చుకొని కొలువుల పంట పండించారు. ఎలాగైనా ఉన్నత శిఖరాలు అందుకోవాలని ప్రభుత్వ కొలువే లక్ష్యంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. ఆయన రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినందుకు గాను గ్రామంలో, మండలంలో ఆనందాన్ని నింపింది.



# గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 28 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కాగా గౌరవ అధ్యక్షులుగా గుండ సాయిలు, వైస్ ప్రెసిడెంట్ మునిగాల శేఖర్,కోశాధికారి గుండ తిరుపతి, ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రం, కార్యదర్శి గడ్డం గంగాధర్, పల్లె నారాయణ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా అధ్యక్షులుగా ఎన్నికైన గుండ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... నా పైన నమ్మకంతో గత 7సంవత్సరాల నుండి గౌడ సంఘం అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి గౌడ సంఘం పెద్దలకు, సంఘ సభ్యులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధి, హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ యూత్ కు ఫర్నిచర్ అందజేసిన తౌర్ర విష్ణు




సెప్టెంబర్28మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలోని శివాజీ యువజన మండలి కార్యాలయానికి ఫర్నిచర్ కావాలి అని తెలుపగానే,తౌర్ర యాదమ్మ జ్ఞాపకార్థంగా,వారి కుమారుడు,ప్రముఖ పారిశ్రామిక వేత్త,సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ అయిన తౌర్ర విష్ణు తమ సహృదయతను చాటుతూ స్వచ్ఛందంగా ఫర్నిచర్ అందజేయడం జరిగింది, వారి దాతృత్వానికి శివాజీ యువజన మండలి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ,వారి సేవా భావనకు అభినందనలు తెలిపి,సన్మాన చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్,ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్,సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య,రాచమల్ల సత్తయ్య,రంగ శ్రీను,ఎలగందుల శ్రీను,కోరే వెంకన్న,యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి,మురారిశెట్టి వెంకన్న, తవిటి వెంకన్న,సాధు కార్తీక్,కోరే మహేష్,పంజాల వివేకానంద,పంజాల రాజు,నాతి వినయ్,కోరే హరీష్, లోడి ప్రదీప్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు,



## పల్లెర్ల స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

సెప్టెంబర్28మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలంపల్లెర్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పార్టీ కోసం నాయకులు ఐక్యంగా ఉండి పార్టీ కోసం పనిచేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో కోరే బిక్షపతి,జిల్లా నాయకులు మామిడి శ్రీనివాస్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ గడ్డం దశరథ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గానగానిమల్లేష్ గౌడ్,జిల్లా నాయకులు నాయిని నరసింహారెడ్డి మాజీ సర్పంచ్, సామ నరేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు,నిమ్మ రెడ్డి నరేందర్ రెడ్డి,వండిపెట్టి మహేందర్ రెడ్డి, లోడి రాజేందర్ గౌడ్,మేడి లక్ష్మి,రామ లక్ష్మయ్య,మంగ శ్రీనివాస్,జలపాల శేఖర్, అంబోజు నాగయ్య,నిమ్మ రెడ్డి అశోక్ రెడ్డి,దండు ప్రసన్న, యాట వెంకన్న,దండు మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు,



## జాతీయ పతాకాన్ని ఎగరవేసిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్‌గౌడ్‌గండేటి):శంకర్‌పల్లి పట్టణ పరిధి ప్రధాన కూడలిలో ఆదివారం అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి నెల చివరి ఆదివారం నియోజకవర్గంలోని ఒక మండలంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## అమెరికాలో ఘనంగా జరుపుకున్న బతుకమ్మ సంబరాలు



షాద్ నగర్, సెప్టెంబర్ 28 (మన సాక్షి గొంతుక):అమెరికాలో కూడా తెలంగాణ బతుకమ్మ సాంప్రదాయానికి నెరవేరు రీతిలో ఘన వేడుకలు జరగడం గమనార్హం. కోట్ర మున్నయ్యగౌడ్ ఫ్యామిలీ అమెరికాలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించింది. దసరా పండుగ సందర్భంలో కుటుంబంలోని మహిళలు, ఆడపడుచులు సద్దల బతుకమ్మతో నాట్యం, పాటలు, నృత్తి, మ్యూజిక్‌లతో రంగుల పండుగను ప్రపంచానికి చాటారు.సాంప్రదాయానికి ప్రతీక:తెలంగాణ సాంప్రదాయం ప్రకారం, బతుకమ్మ అనేది 'బతుకు' (జీవితం) మరియు 'అమ్మ' (దేవత)కి అంకితమైన పండుగ. ఈ ఉత్సవంలో సాంప్రదాయ పూవులతో మలచిన బతుకమ్మలను మహిళలు సద్దలుగా ఏర్పాటు చేసి, ఆలయాల చుట్టూ, గ్రామ పరిసరాల్లో నాట్యంతో, పాటలతో జరుపుకుంటారు. ఇది కుటుంబ సామరస్యాన్ని, మహిళా శక్తిని, సాంప్రదాయ కట్టుబాటును ప్రతిబింబిస్తుంది.కుట్రా ఫ్యామిలీ వ్యాఖ్యలు:కొట్ర. మున్నయ్య గౌడ్,ఫ్యామిలీ సభ్యులు మాట్లాడుతూ "ఏ దేశంలో ఉన్నా, మన భారతీయ సంప్రదాయాలను కొనసాగించడం గొప్పది. బతుకమ్మ, దసరా వంటి పండుగలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. పిల్లలు, యువతలో సాంప్రదాయాల పరిరక్షణకు ఇది గొప్ప అవకాశం" అని అన్నారు.ఈ ఘన సంబరాలు తెలంగాణ సంప్రదాయాల మహత్తును ప్రపంచానికి చాటిన ఒక ఉదాహరణగా నిలిచాయి.



### దుర్గా మాతని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

## వీరబెల్లి రఘునాథ్



మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా, మందమర్రి

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ మందమర్రి పట్టణంలో గల దుర్గామాతను ఆదివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు వేర భేల్లి రఘునాథ్ దర్శించుకున్నారు ఆయనతోపాటు మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్ సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్ యువ నాయకులు ధారా రవి సాగర్ మందమరి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ రఘునాథ్ ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మన వారి పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి రాత్రులు ఘనంగా నిర్వహిస్తారని దుర్గాదేవి యొక్క ఆశీస్సులు పట్టణ ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు అనంతరం జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్ మరియు సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్ తో కలిసి బోనాలను అమ్మవారికి సమర్పించారు

## మహాచండి దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమంలో





(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 28:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామంలో... చెవిటి కావేరి రాఘవేందర్, దంపతులు చెవిటి బాలమణి అల్లుడు కూతురు అంబేద్కర్ కాలనీలోని దుర్గామాత అమ్మవారి వద్ద పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ పాల్గొనడం జరిగింది మరియు తోట్ల నరసింహ, గొల్లూరు శ్రీశైలం, తోట్ల శ్రీకాంత్, గాజులపల్లి రాజు, తోట్ల సిద్ధులు, శ్రీహరి, మహేందర్, దార సిద్దు, మరియు అంబేద్కర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## వృద్ధురాలి మెడలో పుస్తెళతాడు దొంగలించిన గుర్తుతెలియని దొంగ.

మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా, పొన్నారంపొన్నారం గ్రామ నివాసి అయినా తోట చంద్రయ్య రామయ్య, అను పిర్యాదుదారుడు ఇచ్చిన దరఖాస్తు ప్రకారం తన తల్లి తోట మల్లమ్మ %ఔ/శీ% రామయ్య, వయస్సు:-80, వృత్తి:-గృహిణి, కులం:- మున్నూరుకాపు, నివాసం:-పొన్నారం. నిన్న తేది :-27-9-2025 రోజున రాత్రి ఇంటి ముందుగల రేకుల షెడ్డు లో నిద్రిస్తుండగా రాత్రి అందజాగా 12:30 నుండి 01:00 గంటల మధ్యరాత్రిలో ఎవరో గుర్తుతెలియని దొంగ మా అమ్మ మెడలోనీ బంగారు పుస్తెళతాడు తెంపుకొని పారిపోయాడని, వెంటనే మా అమ్మ అరుస్తూ మా పక్కన లైన్ లో బతుకమ్మ ఆడుతున్న వారి వద్దకు వెళ్లగా, అక్కడున్న ఒక వ్యక్తి ద్వారా ఇట్టి విషయం నాకు తెలిసి నేను అక్కడికి వెళ్లి చుట్టుపక్కల అంతా వెతికినా అట్టి దొంగ ఎవరు కనపడలేదని, దొంగిలించబడిన బంగారు పుస్తెళతాడు తులంనరా వరకు ఉంటుందని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్.ఐ.రాజశేఖర్ తెలిపారు.



## అచ్చంపేట జనగర్జన సభకు భారీ తరలింపు

మన సాక్షి గొంతుక. కల్వకుర్తినాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట:ఆదివారం నాడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అచ్చంపేటలో నిర్వహించిన జనగర్జన మహా సభకు మాడ్గుల మండలం సహా పరిసర గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సభకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ మంత్రి హాజరు కావనున్నట్లు నాయకులు పేర్కొన్నారు.మాడ్గుల మండల నుంచి భారీ తరలింపు.మాడ్గుల మండలం నల్లవారి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో సభకు చేరిక అయ్యారు. అచ్చంపేటకు చేరిన ప్రధాన నాయకులు:మారపాకుల వెంకట్ నారాయణ, దార్ల కిష్టయ్య, బొడ్డుపల్లి సత్యానారాయణ, యం కొండల్ గౌడ్, బి. జగదీశ్, కాలే. నాగరాజు తదితరులు ఘనంగా సభకు హాజరయ్యారు.ఈ ఘన తరలింపుతో, అచ్చంపేట లో జరగనున్న జనగర్జన మహా సభకు మంచి జోష్ ను సృష్టించింది, సభలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఉత్సాహం కలిగించింది.

## మహా అన్నదాన కార్యక్రమం





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్

చింతకాని మండల పరిధిలోని నాగులవంచ ఎన్ ఎస్ పి క్వార్టర్స్ లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో చిన్నలు పెద్దలు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సురేంద్ర కుమార్,మల్లేశ్వరి,పిచ్చయ్య, తిరుపతా చారి,సందీప్ రెడ్డి,రామారావు,గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య,ఆలస్యం బసవయ్య,మునుకుంట్ల సుబ్బారావు,తోటకూరి వెంకట నరసయ్య,అంబటి వెంకటి, సామినేని బాబురావు,తోటకూరి చిన్న,అంబటి సత్యనారాయణ,మద్దినేని వెంకటేశ్వర్లు,కొండ గోపి,తోటకూరి పుల్లారావు,అంబటి లచ్చయ్య,అంబటి సత్యనారాయణ,కమల శ్రీ, ఆలస్యం పుల్లమ్మ,జొన్నలగడ్డ రాణి,అంబటి పద్మ,స్వప్న,గల్లీ గ్యాంగ్ యూత్ కమిటీ,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డితో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాంతీయ అనుసంధానాన్ని మెరుగుపరచడం ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు రావిర్యాల టాటా ఇంటర్ చేంజ్ నుండి ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్డు, ఆమన్ గల్ వరకు గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంఎల్ ఏ మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పెట్ మాజీ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత ఉన్నారు.

# అధికారులు ఎక్కడ?. పట్టించుకునే నాధుడే లేడా?..





(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.... గత కొన్ని రోజుల నుండి.. బస్ స్టాప్ దగ్గర ఉన్నటువంటి మెయిన్ చివరస్తలో.. గుంతల మయంగా మారిపోయిన రోడ్డు పట్టించుకోని అధికారులు చూసి చూడనట్టుగా గ్రామ పెద్దలు.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్న వైన్యం ఒకవైపు దర్గా మరోవైపు రామ మందిరం ఏర్పాటుకు సిద్ధమవుతున్న సందర్భంలోనే మధ్యలో నుండి మురికి కాలువ పెద్ద ఎత్తున రోజు చివరస్త లోకి చేరడం.. వలన అక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లే ప్రయాణికులకు దుర్వాసన పెద్ద ఎత్తున వస్తున్న సందర్భం.. ఈ మార్గం నుండి మహేశ్వరం డిపో కి బస్సులు వెళ్లడం మరియు ఇదే మార్గం నుండి శంషాబాద్ నుండి.. హైదరాబాద్ కి మెన్ రహదారిగా.. ఉన్న రోడ్డు అధికారులు.. ఇక్కడి నుండే వెళ్లినప్పటికీ కూడా ఎలాంటి చలనం లేకుండా ఏ ఒక్కరూ దృష్టి పెట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు దయచేసి ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి గ్రామస్తులకు ఈ యొక్క దుర్వాసన నుంచి మరియు రోడ్ మార్గం ఏదైతే ఉందో గుంతలుగా మారిపోయిన రోడ్డుని బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# ఫార్చ్యూన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి

### ముఖ్యమంత్రి ప్రకటన: తెలంగాణలో ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి పథకాలు వేగవంతం





షాద్ నగర్. సెప్టెంబర్ 28(మనసాక్షిగొంతుక)రంగారెడ్డి జిల్లా, మీర్ఖాన్‌పేట ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి కార్యకలాపాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు, ప్రస్తుతం ఫార్చ్యూన్ 500 కంపెనీలలో 85 కంపెనీలు హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ప్రారంభించాయని, భవిష్యత్తులో మిగతా కంపెనీలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీలో స్థాపించబడతాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీని అగ్రశ్రేణి నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలో ప్రభుత్వ చర్యలు కీలకంగా ఉంటాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.భవన నిర్మాణానికి శంకుస్థాపన ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో భాగంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారు వే. నరేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతల అభిప్రాయం శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ యాదవ్ విలేకరులకు చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో ప్రజలకు నేరుగా లాభం జరుగుతుంది. రాష్ట్ర అభివృద్ధి పథకాల్లో రాష్ట్రం వేగంగా ముందుకు పోతుంది" అని అన్నారు.

# మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీట్ సాధించిన గార్లపాటి మనిషా కు స్టెతస్కోప్ వితరణ....



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి సైదులు -ఏసు కర్ణ దంపతుల కూతురు గార్లపాటి మనీషా పాతర్లపాడు గ్రామానికి వన్నె తెచ్చారు.నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి స్టేట్ లెవెల్ లో 3915 ర్యాంకు సాధించి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్స్ సాధించిన విద్యార్థినికి మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం మరియు స్టెతస్కోప్ వితరణ ఇవ్వడం జరిగింది.ఇది గ్రామానికి నిజంగా గర్వకారణం మీ కృషి పట్టుదల ఫలించిందని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ హర్షం వ్యక్తం చేశారు. మనీషా నాన్న తనకున్న రెండు గేదెలు మేపుకొని పాలు అమ్ముకుంటాడు తల్లి రోజువారి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కడు పేదరికం అనుభవిస్తున్న ఈ విద్య కుసుమం ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అనే నిరూపించింది.భవిష్యత్తులో ఒక మంచి వైద్యురాలుగా ప్రజలకు సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు.నీ ప్రయాణం విజయాలతో నిండిపోవాలని మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వేరో మధిర నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్, మధిర నియోజకవర్గం బిఎస్పి పార్టీ నాయకులు దారెల్లి రమేష్,దారెల్లి సురేష్,మాతంగి వెంకయ్య, మాతంగి రాము,మాగి యశ్వంత్, గట్టిగుండె విక్కీగ్రామస్తులు మరియు వాళ్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# లింగ సమానత్వం పై అవగాహన సదస్సు

సెప్టెంబర్28మన సాక్షి గొంతుకఆత్మకూరు(యం)మండల కేంద్రం లోని నాలుగు గ్రామ పంచాయతీలైన తిమ్మపురం,రాయిపల్లి,సర్వపల్లి, ఆత్మకూరు,మండల కేంద్రంలోనీ నేతాజీ యువజన సంఘం లో బోస్ కో సేవ కేంద్రం ఆధ్వర్యంలో లింగ సమానత్వం అవగాహన సదస్సుపై ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ బత్తిని అంబేద్కర్ మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు అన్ని విధాలుగా పురుషుల తో సమానంగా పోటీ పడే విధంగా తయారు కావాలి అని అన్నారు,ప్రతి ఒక్క మహిళ కూడా రాజకీయాల లో రాణించాలి అని అన్నారు,నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ లింగ సమానత్వం పై మహిళల కు అవగాహన కల్పించారు,సమాజం లో మహిళలకు ఉన్న హక్కుల గురించి వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ శిరీష,బాస్కో సేవా కేంద్రం సభ్యులు మధుసూదన్ రెడ్డి, మురళి కృష్ణ,తాజా మాజీ సర్పంచ్ జెన్నాయి కోడె నగేష్,నేతాజీ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## చిన్న గోల్కొండ లో.. గ్రామస్తుల సంబరాలు



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 28:)చిన్న గోల్కొండ చెరువు నిండుకుండలా మారి.. అలుగు పారడంతో.. గ్రామస్తులలో సందడి మొదలైంది. 45 సంవత్సరాల తర్వాత చెరువు పూర్తిగా నిండి అలుగు పారడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. టపాకాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.. గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎప్పుడు లేని విధంగా.. ఎన్ని వర్షాలు వచ్చినా ఈ యొక్క చెరువు ఎప్పుడు కూడా నిండ లేదు అంటూ.. ఇప్పుడు 45 సంవత్సరాల తర్వాత చెరువు నిండుకుండ లాగా మారిపోయి అలుగు పారడం పట్ల సంతోషకరంగా ఉందని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది



### మత్కేపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ

# చైర్మన్‌గా అంబటి వెంకటేశ్వరరావు.

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం మత్కేపల్లి గ్రామంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అంబటి వెంకటేశ్వరరావు,పాలకవర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌గా పరసగాని తిరుపతిరావు,కమిటీ డైరెక్టర్లుగా నర్సంశెట్టి శ్రీనివాసరావు,బందెల నాగార్జున, మట్ట బాబు రామిరెడ్డి,కాసిం సాహెబ్,మేకపోతుల రేవతి,వడ్డెల్లి వీరరాఘవులు,భూక్య బాలాజీ, వెంకటప్పయ్య,సత్యం గౌడ్,సింగు లక్ష్మి చార్జి స్వీకరించారు.ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి,అలాగే అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని భట్టి విక్రమార్కకి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మరియు కమిటీ మెంబర్లుహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ,రైతుల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తానని అంబటి వెంకటేశ్వరరావు కమిటీ మెంబర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు,జోన్ ఇన్చార్జులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన

నిర్మాణం గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు

## సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన.



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో..రావిర్యాల టాటా ఇంటర్‌చేంజ్ నుండి ఆమనగల్ వరకు ప్రాంతీయ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు,ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,ముఖ్యమంత్రి సలహాదారుడు వేంనరేందర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు %ఒ% టీఎస్‌యూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కిచ్చన్న లక్ష్మారెడ్డి, దీపా భాస్కర్ రెడ్డి,టిపిసిసి సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 28 //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో శ్రీ సిద్ధివినాయక అమ్మవారి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం వేళ నుంచే అమ్మవారి మండపం నందు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించగా భక్తుల తాకిడి మండపం పరిసరాలను నిండచేసింది. గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు సమర్పించారు. సందర్భంగా కమిటీ సభ్యులు అమ్మవారి కృపతో గ్రామానికి శాంతి, ఐశ్వర్యం కలగాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వాములకు, భక్తులకు మహా అన్నప్రసాదం అందించారు. అన్నదానం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి, వందలాది మంది గ్రామస్తులు, పరిసర ప్రాంతాల ప్రజలు రుచికరమైన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాళ్ళ లింగయ్య, బోడ పట్ల వీరభద్రం, కంచం నాగరాజు తదితరులు, వారి ఆత్మీయ స్వాములు, బంధువులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు భక్తుల సేవలో అన్నదానం అత్యున్నతమైనదని పేర్కొన్నారు.పూజలు, హోమాలు అనంతరం కమిటీ తరపున గ్రామంలోని పురస్కారాలు ప్రదానం చేసి గౌరవించారు. భక్తులు, గ్రామస్తులు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొనడం తో సుబ్లేడు గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## అర్ధరాత్రి దాకా అందుబాటులో మటన్?...




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఈ సంవత్సరం విజయదశమి అక్టోబర్? 2 న రావడంతో చాలామంది మాంసం ప్రియులు అయోమయంలో పడిపోయారు.ఎందుకంటే అదే రోజు గాంధీ జయంతి ఉండడంతో నిబంధనల ప్రకారం మాంసం దుకాణాలు బంద్? ఉంటాయి.పండుగ రోజే గాంధీ జయంతి రావడంతో విందు ఎలా చేసుకోవాలనే యోచనలో ప్రజలు ఉన్నారు.అయితే ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మటన్? షాపు నిర్వాహకులు ఓ నిర్ణయం తీసుకున్నారు.దసరా పండుగకు ముందు రోజైన అక్టోబర్? 1 బుధవారం రోజు అర్ధరాత్రి వరకు మాంసం విక్రయిస్తామని ఆరె కటిక సంఘం జనగామ అధ్యక్షుడు కె.హరిప్రసాద్? ప్రకటించారు.పండుగ ముందు రోజు బుధవారం రాత్రి 12 గంటల వరకు మటన్? షాపులు తెరిచే ఉంటాయని,వినియోగదారులు గమనించాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే పట్టణ ప్రజలకు,జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా జయంతి సభ





మన సాక్షి గొంతుక ప్రతి నిధి నల్గొండ జిల్లా అసమానతలు లేని సమాజం కొరకు అక్షర యుద్ధం చేసిన మహాకవి గుర్రం జాషు పేదరికం, కులం పై గబ్బిలం రచన అజరామరం ప్రముఖ కవి రచయిత సాగర్ల సత్తయ్య వెల్లడి వేల సంవత్సరాలుగా వేళ్లునుకొని ఉన్న పేదరికం, కులమత అసమానతలపై అక్షరయుద్ధం చేసి సామాజిక న్యాయాన్ని సమతా భావాన్ని నిర్మించిన మహాకవి గుర్రం జాషువా చిరస్మరణీయుడని ప్రముఖ కవి రచయిత సాగర్ల సత్తయ్య అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రం ఎంవీన్ ట్రస్ట్ భవన్ లో భవన్ లో గుర్రం జాషువా130వ జయంతి సందర్భంగా సాహిత్యం సామాజిక న్యాయం అనే అంశంపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ సామాజిక సాహిత్య రంగంలో జాషువా కవిత్వం ఓ చైతన్య స్ఫూర్తి అన్నారు.కులమత బేధాలు పేదరికం తన గురువుగా భావిస్తున్నానని చెప్పిన జాషువా వాటి మూలాలపై కలం యుద్ధం చేశాడన్నారు. కర్మ సిద్ధాంతము పేర కోట్లాదిమంది కష్టజీవులను అణిచివేత దోపిడికి గురిచేసిన మనువాద విష సంస్కృతి పై మహోద్యమం నిర్మించాడని చెప్పారు. పాములకు పాలోసి చీమలకు పంచదార చల్లి మనుషులున్న ఈ జగాన పేదవాడికి గంజి నీళ్లు కూడా ఇవ్వరని తన కవిత్వం ద్వారా నిరసించాడన్నారు. పీడిత వర్గాన్ని దోచుకునే దోపిడీ అసమానతలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సభలో సత్యశోధకు సమాజ్ వ్యవస్థాపకులు గాదే లింగస్వామి కవి బండారు శంకర్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరుశరాములు సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ రైతు సంఘం జిల్లా నాయకులు బండ శ్రీశైలం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మల్లం మహేష్ వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ సిఐటియు జిల్లా నాయకులు దండంపల్లి సత్తయ్య ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కెవిపిఎస్ జిల్లా ఆఫీసు బేరర్స్ దైద శ్రీను గాదె నరసింహ బొల్లు రవీందర్ పెరికె విజయ్ కుమార్ వంటపాక కృష్ణ నాయకులు దండు రవి దంతాల నాగార్జున మల్లయ్య బొంగరాల వెంకన్న డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి నరేష్ సిఐటియు మండల కన్వీనర్ పోలీసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## దశదినకర్మకు హాజరైన టిడిపి పార్టీ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూకల రాములు దశదిన కర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డా!!వాసిరెడ్డి రామనాధం,ముదిగొండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనపర్తి వీరబాబు,బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ,జిల్లా నాయకులు మైనేని.రవికుమార్, పాల్వంచ రామారావు,రాఘవులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



రాజారం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ తరుపున

## బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



తిరుమలయాపాలెం సెప్టెంబర్ 28 //మన సాక్షి గొంతుక// తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామం లో ఇటీవల మరణించిన సామ నారాయణ రెడ్డి కుటుంబాన్ని అలాగే కోతుల దాడిలో గాయపడిన మందుల జానకమ్మల కుటుంబాలను పరామర్శించి లి? 10,000/- మరియు ?5000/- టిఆర్ఎస్ పార్టీ పక్షాన అందజేశారు ఈ సందర్భంగా బాధితకుటుంబాలకు బి ఆర్ ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది



## అన్నదానం ప్రారంభించిన మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్

తిరుమలాయపాలెంసెప్టెంబర్ 28 //మన సాక్షి గొంతుక// తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యం లో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవముల భాగంగా శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ ప్రారంభించారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నము అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మద్దినేని లింగయ్య సత్యనారాయణ ఏ కృష్ణ వార నాగరాజు మోహన్ వీరన్న రాము శ్రీను సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి కూతురు గ్రూప్ - 1 లో

## డీఎస్పీగా ఉద్యోగం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి) తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ - 1 ఫలితాలలో చంద్రాయన్ గుట్టకు చెందిన బి ఐశ్వర్య డిఎస్పీగా ఎంపికయ్యారు. ఆమె తండ్రి వెంకటేష్ ముదిరాజ్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు. తల్లి వందన గృహిణి. ఒక కుమారుడు, ఇద్దరు కూతుర్లలో ఐశ్వర్య చిన్నమ్మాయి. 2011లో పదవ తరగతి పాసై, 2013లో ఇంటర్మీడియట్ కంప్లీట్ చేసింది. 2013 - 17 లో వాసవి ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. అనంతరం తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఐదు సంవత్సరాలు కష్టపడి గ్రూప్ -1 లో ప్రభుత్వ ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ కష్టపడి బాగా చదివానని, తల్లిదండ్రులు బాగా సహకరించారని తెలియజేశారు. బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా ఐశ్వర్య కు అభినందనలు తెలుపుతున్నారు.

# ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా ఉచిత టీకా శిబిరం

మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్,ప్రతినిధి. సెప్టెంబర్ 28:ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక పశువైద్యశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మదాబాద్ లోని పెంపుడు కుక్కలకు ఉచితంగా రెబీస్ టీకాలు వేశారు. మొత్తం 40 కుక్కలకు రేబీస్ టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా పెంపుడు జంతువుల యజమానులకు రేబీస్ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రెబీస్ టీకాలు వేయడం ఎంత ముఖ్యమో వైద్యులు వివరించారు.కార్యక్రమంలో డాక్టర్ కే. నరేందర్ యాదవ్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో సుధాకర్ (వి.ఏ.), అన్నపూర్ణ (వి.ఏ.), సంజీవ్ (వి.ఏ.) సేవలు అందించారు. అలాగే సిబ్బంది అంజి, బామ్లా నాయక్, గోపాలమిత్ర నిరంజన్, వెంకటయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.స్థానిక ప్రజలు ఉచిత టీకా శిబిరాన్ని స్వాగతిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు.







## శ్రీ మహాచండీ దేవి రూపంలో బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి.ఆదివారం ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండి దేవి రూపంలో దర్శనమిచ్చారు.ప్రతిరోజు ఉదయం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.శక్తి స్వరూపిణి అయిన దేవిని పూజలో స్మరిస్తూ కొలవడం ద్వారా ఆరోగ్యంతో పాటు, సంపద,ధనం,శాంతి,కీర్తిని పొందుతారని భావిస్తారు. అమ్మవారిని ఎరుపు రంగు చీరతో,లడ్డు నైవేద్యంతో మంగళహారతుల,పాటలతో, భజనలతో, తన్మయత్వం చెందుతూ అలరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శాంప్రసాద్,దూడల శోభారాణి,లోనె మంజుల, దూడల నిషిత,మాదారపు కల్పన,కొలనుపాక సునీత, మినులాపురం శోభా,వాణి, ఎనగందుల రేణుక,బండోజు సరళ,అఖిల,జ్ఞానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ యస్ యాస్ కార్యకర్తల సమక్షంలో దసరా ఉత్సవం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ఆర్ యస్ యస్ (%=ూా%) ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పాల్వాయి గ్రామంలో గుడిపల్లి గోలి శ్యామ్ మరియు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని భాగంగా ఆర్ యస్ యస్ 1925 అక్టోబర్ రెండవ తారీఖున ఏర్పడి 2025 అక్టోబర్ రెండవ తారీఖున 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఆనాడు భారతదేశాన్ని ఇతరుల పరిపాలనలో అనిగిమనిగి ఉండడం వల్ల అందరిని ఒకే తాటి పైకి తీసుకురావడానికి ఈ స్వయం సేవ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాటి నుండి ఇప్పుడు ఎక్కడ ఎలాంటి కరువు కాటకాలు వచ్చినా ఆర్ యస్ యస్ సంఘం ద్వారా పలుసేవ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి యాదగిరి, వెంకటాపురం శ్రీను, కోట్ట నరేష్, తంగేళ్ల నరేష్, గిరి వెంకటేష్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## గండీడ్ రిజర్వేషన్ల మార్పులతో ఆశావహుల్లో ఆందోళన

మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 28:మహమ్మదాబాద్/గండీడ్:ఉమ్మడి మండలంగా ఉన్న గండీడ్ మండలను విభజించి మహమ్మదాబాద్, గండీడ్ మండలాలుగా ఏర్పాటు అయిన సంగతి తెలిసిందే. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారవడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.గత రెండేళ్లుగా పలువురు నాయకులు తమను ఎంపీపీ, జెడ్పిటిసిలుగా చూడాలని ఆశావాహాలతో ప్రజలతో మమేకమయ్యారు. గ్రామాల్లో శుభకార్యాలు, దుఖసమయాల్లో సహాయం చేస్తూ ప్రజలతో అతి దగ్గరగా ఉన్నారు. అయితే రిజర్వేషన్ల మార్పు కారణంగా వారి ఆశలు తారుమారయ్యాయి. పెట్టుకున్న లెక్కలు గాలికొదిలినట్టయ్యాయని భావిస్తున్నారు.రిజర్వేషన్ల ఖరారుతో ఆశావాహుల్లో గుసగుసలు మొదలయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలులో పెట్టిన రిజర్వేషన్లు కొనసాగుతాయని కొందరు ఆశావాహులు భావించారు. ఆ ఆశలతోనే గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు చేరువయ్యారు. కానీ తాజా రిజర్వేషన్ నిర్ణయాలతో వారి రాజకీయ ప్రణాళికలు గందరగోళానికి గురయ్యాయి.ఇప్పటికే సోషల్ మీడియాలో రిజర్వేషన్ల జాబితా చక్కర్లు కొడుతుండగా, హొటళ్లలో, ప్రజా సమూహాల్లో ఇదే ప్రధాన చర్చా విషయంగా మారింది. స్థానిక ఎన్నికల సన్నాహాలు వేగంగా జరుగుతున్న ఈ తరుణంలో మండలంలోని పలువురు నాయకులు అయోమయంలో పడి తమ భవిష్యత్తు రాజకీయ ప్రయాణంపై ఆలోచనలో మునిగిపోయారు.

## ములుగు జిల్లా నూతన డిప్యూటీ కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టబోతున్న కొత్త పల్లి కృసిల్ కుమార్ సన్మానించిన మందాడి ఇజ్రాయిల్.




తిరుమలయపాలెం సెప్టెంబర్ 28 //మన సాక్షి గొంతుక//ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన కొత్తపెల్లి శివకుమార్ రేణుక దంపతుల కుమారుడు కొత్తపెల్లి కృసిల్ కుమారు ను తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్ దంపతులు ఘనంగా శాలువా కప్పి సత్కరించినారు నూతనంగా టి జి పి ఏ ఎస్ పి ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో జనరల్ ర్యాంకింగ్లో 63వ ర్యాంకు రిజర్వేషన్ కేటగిరీ లో రాష్ట్ర మూడవ ర్యాంకు సాధించినాడు. శనివారం సాయంత్రం ఏడు గంటలకు హైదరాబాదులో శిల్పకళా వేదికలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా మూలుగు జిల్లా డిప్యూటీ కలెక్టర్గా నియామక పత్రం అందజేశారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్లో జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వవలసి ఉండగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిమిత్తం ఖమ్మం వెళుతున్న క్రమంలో తిరుమలాయపాలెంలోని మందాడి ఇజ్రాయిల్ కుటుంబంతో ఉన్న అనుబంధంతో ఇజ్రాయిల్ కుటుంబానికి మొదటిసారిగా వచ్చినారు.ఈసందర్భంలో కృషి కుమార్ ను శాలువాతో సత్కరించి అభినందించినారు. తల్లిదండ్రుల చిన్ననాటి స్నేహంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మొట్టమొదటిసారిగా. ఉద్యోగ పొందిన తర్వాత మొదటిసారిగా డిప్యూటీ కలెక్టర్ హోదాలో మా ఇంటికి వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని మందాడి ఇజ్రాయిల్ తమ సంతోషాన్ని వ్యక్తపరిచినాడు కొత్త పెల్లి కుషీల్ కుమార్ గతంలో కూడా ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ సెంట్రల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెడ్ గా డీఎస్పీ, మిలటరీ ఆఫీసర్లుగా పలు ఉద్యోగాలు పొందినాడు. సివిల్స్ గా పేద ప్రజలకు సేవ చేయడమే తన ఆశయమని సివిల్స్ లో ఉద్యోగం సాధించానని తెలిపినాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇజ్రాయిల్ అరుణ దంపతులు, టి యూ డబ్ల్యూ జే, ఐజేయు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు ఇది మల్ల శ్రీనివాసరావు బి ఆర్ కే న్యూస్ ఛానల్ మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, డీఎస్పీ పాలెం నియోజకవర్గం కన్వీనర్ కొమ్ము పూలే , పల్లెల రాజేందర్ ప్రసాద్ పల్లెల శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఎన్నారై సెల్ ప్రెసిడెంట్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 28 //మన సాక్షి గొంతుక//అమెరికాలోని వాషింగ్టన్ నార్త్ కరోలినా చార్లెట్ లో జరుగుతున్న తెలంగాణ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు యల్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి కుమారుడు కాంగ్రెస్ ఎన్నారై ప్రెసిడెంట్ యల్మారెడ్డి నరేందర్ రెడ్డి. తెలంగాణ తరహాలో సాంప్రదాయబద్ధంగా విదేశాలలో గ్లోబల్ తెలంగాణ అస్సోసియెషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆరవ రోజైన బతుకమ్మ వేడుకల సంబురాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరెందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా విదేశాలలో ఈ బతుకమ్మ వేడుకలు నిర్వహించటం చాలా గర్వకారణంగా ఉందని, మన సాంస్కృతిక సాంప్రదాయాలు విదేశాలలో కూడా విదేశాలలోని మహిళలు కూడా ఈ బతుకమ్మ వేడుకలలో పాల్గొని తెలంగాణ సాంప్రదాయాలకు విదేశాల మహిళా రాణులు కూడా బతుకమ్మను ఉత్సాహభరితంగా ఆడుతున్నారని కొనియాడినారు. తెలంగాణ అంటేనే బతుకమ్మని బతుకమ్మ అంటేనే తెలంగాణ అని విదేశాలలో కూడా బతుకమ్మ పండుగ సంబరాలనుఇంత ఘనంగా నిర్వహించటం చాలా ఆనందంగా ఉందని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో స్నేహిత్ రెడ్డి అద్విత్ మన్మోహన్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు









# పాతర్లపాడు లో ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 28 //మన సాక్షి గొంతుక// నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు అమ్మవారిని చండికాదేవి అలంకరణలో భక్తులు దశనార్థం కనిపింది చేశారు శక్తి స్వరూపిణిగా అమ్మవారి ఎర్రని పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో కాంతివంతంగా అలంకరించబడి సింహ వాహనంపై ఆరాధనయంగా కూర్చుండబడ్డారు. చేతుల్లో ఖడ్గం త్రిశూలం బేతకాలను ధరించిన రూపం భక్తుల్లో భయా భక్తులను రేకెత్తించింది. దుర్గామాసూరా సంహారిణి నీ తలపించే ఈ రూపం అడ్డంకులు నివారణ విజయ సాధనకు ప్రతి కాగా పూజారులు వివరించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చండీ హెూమం సహస్ర నామార్చనలు నిర్వహించారు. ఎర్రని పూలతో చేసిన పూజలు విశేషంగా నిలిచాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు రద్దీ నెలకొంది చండికాదేవి రూపంలో అమ్మవారిని దర్శించడం వలన శత్రు నాశనం ధైర్యం విజయాలు సిద్ధిస్తాయని పురోహితులు చండికాదేవి పూజ యొక్క విశేషాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నారాటి శంకర్ అంకతి వెంకన్న యాకలింగం శరత్ భరత్ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన బొంగరాల సతీష్ (25) దురదృష్టవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. సమాచారం ప్రకారం, సతీష్ తన పొలానికి నీరు కట్టడానికి కొప్పోలు శివారు, బోడపాడు సమీపంలోని వ్యవసాయ భూమికి వెళ్లాడు. సాటర్ పెట్టెలో కరెంట్ రాకపోవడంతో ఫ్యూజ్‌ను మార్చే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఆయనకు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ కూతురి వరపూజ కార్యక్రమం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 28 హైదరాబాద్ కూకట్ పల్లి లోని గౌతమ్ నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ రాజగోపాల్ అన్న వల్లభాపురం సాంబయ్య కూతురైన వల్లభాపురం పూర్ణిమ ఉప్పల్ ప్రాంతానికి చెందిన గందే రమేష్ కుమారుడైన సంతోష్ కి ఆదివారం రోజు న అంగరంగ వైభవంగా వరపూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వధువు వరుడు బంధువులు పెద్ద ఎత్తున హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# దుర్గ దేవిని దర్శించుకున్న పసుపులేటి వినోద్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 28 హైదరాబాద్ దసరా నవరాత్రుల సందర్భంగా 7వ రోజు మహాచండీ అలంకారంతో అమ్మవారిని దర్శించుకున్నారు నగర సమీపంలో అమ్మలగన్నమ్మగా, త్రిమూర్తులకి ఆదిదేవతగా వెలసిన జగన్మాత శ్రీ విజయ దుర్గాదేవి గా మనకి దర్శనం ఇస్తుంది. కనక దుర్గ ఆలయం , అధికారికంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అని పిలుస్తారు , ఇది కనక దుర్గకు అంకితం చేయబడిన హిందూ దేవాలయం . ఈ ఆలయంలోని దేవతను కనక దుర్గ అని కూడా పిలుస్తారు. ఈ ఆలయం భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో కృష్ణ నది ఒడ్డున ఇంద్రకీలాద్రి కొండపై ఉంది . 1 కాళిక పురాణం, దుర్గా సప్తశతి మరియు ఇతర వేద సాహిత్యాలు ఇంద్రకీలాద్రిపై కనక దుర్గ గురించి ప్రస్తావించాయి మరియు తృతీయ కల్పంలో స్వయంభు స్వయంగా వ్యక్తమైన దేవతగా వర్ణించబడ్డాయి. ఉల్లేఖనం అవసరం

దుర్గాదేవి అమ్మవారికి ప్రతి సంవత్సరము దసర నవరోత్సవాలు జరుగుతాయి. ఈ దసర నవరోత్సవల లో ప్రతి దినము ఒక అవతారముతో దర్శనము ఇస్తారు. ఈ తొమ్మిది దినములు తొమ్మిది అవతారాలతో దర్శనము ఇస్తారు.

మొదటి దినము స్వర్ణ కవచాలంకార దుర్గ దేవి
రెండవ దినము బాల త్రిపురసుందరి దేవి
మూడవ దినము గాయత్రి దేవి
నాలుగవ దినము అన్నపూర్ణా దేవి.
ఐదవ దినము లలితా త్రిపురసుందరి దేవి
ఆరవ దినము సరస్వతి దేవి
ఏడవ దినము దుర్గాదేవి
ఎనిమిదవ దినము మహాలక్ష్మిదేవి
తొమ్మిదవ దినము మహిషాసురమర్దిని
పదవ దినము రాజరాజేశ్వరి దేవి

ఈ ఐదవ దినమున జరిగే సరస్వతి అమ్మవారి అలంకరణ దినము అమ్మవరి జన్మనక్షత్రంగా అనగా మూలానక్షత్రం గా భావిస్తారు. ఆ దినమున వేలాది మంది భక్తులు, విద్యార్థులు తరలివస్తారు. ఈ దేవాలయంలో వినాయక స్వామి, ఈశ్వరుడు, శ్రీ రాము ల వారు కొలువుతీరి ఉన్నారు. ఈ దేవాలయాన్ని దర్శించుటకు అనేక మంది భక్తులు అనేక ప్రదేశాల నుండి వస్తారు.

# షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 28 హైదరాబాద్ షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు పిలుపునిచ్చారు. షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ నేరేడుచర్ల మండలసమితి ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరు మల్లయ్య బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ అనంత ప్రకాష్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ గూడ వినయ్ తదితరులు పాల్గొన్నారు.